అంట్లువరంలో పూడికతీత పనులు

విశాలాంధ్ర-సంతబొమ్మాళి : సంతబొమ్మాళి పంచాయతీలో కల అంట్లువరం గ్రామంలో సర్పంచ్ కళింగపట్నం లక్ష్మీ అప్పారావు ఆధ్వర్యంలో కాలువల్లో పూడిక మట్టిని తొలగించే కార్యక్రమం చేపట్టారు. గత కొంతకాలంగా గ్రామంలో కల కాలువలులో పూడిక పేరుకు పోయిందని, అందులో జంగిల్ పెరిగిపోవడంతో మురికి కాలువలు నీరు పంటపొలాలులోకి వెళ్ళిపోతుందని గ్రామస్తులు సర్పంచ్ కు తెలియజేసారు. దీంతో స్పందించిన సర్పంచ్ పొక్లెయిన్ లతో పూడిక జంగిల్ తొలగించారు.

వరుణుడి కరుణ కోసం జలాభిషేకం

విశాలాంధ్ర-కవిటి : తీవ్ర వర్షాభావ పరిస్థితులలో వర్షం కోసం ఎదురుచూస్తున్న అన్నదాత వరుణుడి కరుణ కోసం గురువారం చిన్నకర్రివానిపాలెం,కొత్త పాలెం గ్రామల మధ్యలో కొలువై ఉన్న శ్రీ కాశీ విశ్వనాథ స్వామి వారి ఆలయంలో గ్రామస్తులతో పాటు చుట్టుప్రక్కల గ్రామస్తులు జలాభిషేకం కార్యక్రమం చేపట్టారు.ఈ సందర్భంగా అధిక సంఖ్యలో మహిళలు పాల్గొని బిందెలతో నీటితో స్వామివారికి జలాభిషేకం కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

ఐటీడీఏ పీఓ పర్యటన

విధినిర్వహణ లోపంపై ఇద్దరు సిబ్బందికి షోకాజ్ నోటీసులు

విశాలాంధ్ర-కొత్తూరు : సీతంపేట ఐటీడీయే పివో కల్పన కుమారి గురువారం కొత్తూరు మండలం లో పర్యటించారు.కురిగాం ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని పరిశీలించారు. రికార్డుల నిర్వహణ సక్రమంగా లేకపోవడంతో అసంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం కారిగుడ మిని గురుకులంను పరిశీలించారు. విద్యార్థుల బోజన నిర్వహణ, అనారోగ్య విద్యార్థు రికార్డుల నమోదు లేకపోవడం, తదితర లోపాలు గుర్తించిన పివో కల్పనా కుమారి దీనికి బాధ్యులైన హెచ్ఎం, ఏ.ఎన్.ఎంలకు షోకాజ్ నోటీసులు ఇవ్వాలని సంబంధిత అధికారులను ఆమె ఆదేశించారు. విద్యార్థుల విద్యాస్థాయిని పరిశీలించారు. అనంతరం అకులతంపర గ్రామంలో ఫ్యామిలీ డాక్టర్ కాన్సెప్ట్ నుపివో కల్పన పరిశీలించారు. ఈ సమయంలో స్థానికంగా ఉన్న ఓ ప్రైవేట్ వైద్యునిపై కొందరు గ్రామస్తులు ఫిర్యాదు చేయడంతో విచారణ చేసి నివేదిక ఇవ్వాలని కొత్తూరు తహసిల్దార్‌ను, డిప్యూటీ డిఎం&హెచ్ఓలను ఆదేశించారు.

జగనన్న కాలనీని కలెక్టర్ సందర్శన

విశాలాంధ్ర-జలుమూరు: మండలంలో గల జగనన్న కాలనీని జిల్లా కలెక్టర్ శ్రీకేష్ బాలాజీ లాఠకర్ గురువారం సందర్శించారు. మండలంలో గల లింగాలవలస, చల్లవానిపేట లో నిర్మిస్తున్న జగనన్న కాలనీల్లో మౌళిక సదుపాయాలు గూర్చి, పలు దఫాలుగా వచ్చిన ఆయన మండలాధికారులకు పలు సూచనలు చేసినప్పటికీ సదుపాయాల కల్పనలో అశ్రద్ధ వహించారని అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇప్పటికైనా సెప్టెంబర్ నెల 15వ తేదీ లోగా ప్రతీ ఇంటికీ మంచినీటి సౌకర్యంతోపాటు రోడ్లు, విద్యుత్ సదుపాయాలు కల్పించాలని ఆదేశించారు. ఇప్పటి వరకు జగనన్న కాలనీ పనులు ప్రారంభించని వారికి నిలుపుదల చేయడం జరుగుతుందని తెలిపారు. ఈయన వెంట ట్రైనీ కలెక్టర్ తదితరులు ఉన్నారు.

చేపేనపేట గ్రామంలో 'పెస్ట్ సర్వేలైన్స్' నిర్వహణ

విశాలాంధ్ర-ఆమదాలవలస:మండలం చేపేనపేట గ్రామంలో ప్రకృతి వ్యవసాయ సిబ్బంది వరి పంటలో రైతులు సమక్షంలో పెస్ట్ సర్వేలైన్స్ కార్యక్రమాన్ని చేశారు. ఈసందర్భంగా యూనిట్ ఇన్‌ఛార్జి నక్క చిరంజీవి మాట్లాడుతూ పంటలో వచ్చే పురుగులు, తెగుళ్లపై సమగ్ర విశ్లేషణ చేసి రైతులకు మేలైన ప్రకృతి వ్యవసాయ పద్ధతులను గురించి తెలియజేస్తున్నామని అన్నారు. ప్రతి వారం కూడా క్రమం తప్పకుండా గ్రామంలో పురుగులు తెగుళ్లపై నిఘా కార్యక్రమాన్ని చేస్తున్నామని తెలిపారు. ఈ కార్య క్రమంలో రైతులు కోటేశ్వరరావు, సూర్యా రావు, వెంకటరావు, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

'యువగళం' పాదయాత్రకు సంఘీభావం

విశాలాంధ్ర-నరసన్నపేట: తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, నారా లోకేష్ ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న యువగళం పాదయాత్ర నేటికి 200 రోజులు పూర్తి చేసుకున్న సంధర్భంగా శ్రీకాకుళం ఎంపి, కింజరాపు రామ్మోహన్‌నాయుడు, నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే, బగ్గు రమణమూర్తి టిడిపి శ్రేణులతో పట్టణంలో గురువారం సంఘీభావం తెలుపుతూ పాదయాత్ర చేశారు. స్థానిక జట్టు కళాసీ యూనియన్ భవనం నుండి దేశవానిపేట సమీపంలో వున్న ఒక కళ్యాణ మండపం వరకూ పాదయాత్ర నిర్వహించారు. ఈ సంధర్భంగా ఎంపి, రామ్మోహన్‌నాయుడు మాట్లాడుతూ నాలుగున్నరేళ్ళ వైసిపి పాలనలో అధిక ధరలు, జిరాయితీ స్థలాలు ఆక్రమణలు, ప్రాణాలకు గ్యారంటీ లేకుండా ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురౌతున్నారని అన్నారు. వీటిని అధిగమించాలంటే టిడిపి జాతీయ అధ్యక్షులు, నారా చంద్రబాబునాయుడు నాయకత్వానికి పూర్తి మద్ధతు తెలపాల్సిన సమయం ఆసన్నమైందని తెలిపారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ పార్టీ పరిశీలకులు, మహంతి చిన్నంనాయుడు, రోబిన్ శర్మ, అజయ్‌తో పాటు టిడిపి ప్రతినిధులు పాల్గొన్నారు.

మహిళలు ఆర్ధిక శక్తిగా ఎదగాలి

విశాలాంధ్ర-ఆమదాలవలస : జగనన్న ప్రభుత్వం అందిస్తున్న ఆర్థిక సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకుని మహిళలు ఆర్థిక శక్తిగా ఎదగాలని వైఎస్సార్సీపీ రాష్ట్ర యువజన విభాగం ప్రధాన కార్యదర్శి తమ్మినేని వెంకట శ్రీరామ చిరంజీవి నాగ్ పిలుపునిచ్చారు. మెప్మా ఆధ్వర్యంలో గురువారం పట్టణంలో ఆహా క్యాంటీన్ ప్రారంభోత్సవం చేశారు. ఈ సంద ర్భంగా మాట్లాడుతూ ఇచ్చిన మాటకు కట్టు బడి మహిళా సంక్షేమ సాధికారతకు దోహ దపడేలా ప్రభుత్వ సంక్షేమ పథకాలను మహిళల పేరునే మంజూరుచేస్తూ మహిళా పక్ష పాతిగా సి.ఎం జగన్మోహనరెడ్డి తన మాటను నిలబెట్టుకుంటున్న విషయాన్ని మహిళలు గమనించాలని కోరారు. మున్ముందు మహి ళాభ్యున్నతికి మరింత మేలు చేసే కార్య క్రమాలను ప్రభుత్వం చేప ట్టనుందని చెప్పా రు. ఆహా క్యాంటీన్ ద్వారా రుచికరమైన, శుచికరమైన ఆహారాన్ని తక్కువ ధరకే విక్రయిస్తారని వివరించారు. కార్యక్రమంలో కమిషనరు ఎం.రవిసుధాకర్, నాయకులు బి.రమేష్ కుమార్, ఏ.ఉమామహేశ్వరరావు, డి.శ్యామలరావు, పి.చిన్నారావు, ఎస్.చిరంజీవి, మునిసిపల్ మెప్మా సిబ్బంది ఏ.వి.శ్రీనివాస్, బి.భాస్కరరావు, కె.రాజేష్ కుమార్, ఎం.అప్పినాయుడు, పి.సీతరాజు, పట్టణ, వార్డు సమాఖ్యల ఆర్పీలు, మహిళలు పాల్గొన్నారు.

కాలువ మరమ్మతులతో ప్రజల ఇబ్బందులు

పట్టించుకోని పంచాయతీ అధికారులు

విశాలాంధ్ర-పాతపట్నం: మేజర్ పంచాయతీ 6వ వార్డ్ తెలుకల వీధిలోగల కాలువ మరమ్మతు లకు గురయింది. ఆ వీధిలో రాక పోకలకు పాదచారులు ఇబ్బందులు పడుతున్నారు. రాత్రి వేళల్లో విద్యుత్ లేని సమయంలో చాల మంది ఆ కాలువలో పడి గాయాలు పాలవుతున్నారు. సింగిల్ రోడ్డు కావడంతో పాటు గుంతలు పడడంతో ఎదురెదురుగా వచ్చే వాహనాలు వెళ్లాలంటే తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. రాత్రివేళ మోటార్ సైకిల్‌పై వెళ్ళాలంటే చాలా ఇబ్బందిగా ఉందని, గుంతల్లో కింద పడి గాయల పాలవుతున్నామని ఎన్నిసార్లు పంచాయతీ అధికారులకు మొరపెట్టుకున్న కనీసం జాలి దయ కూడా లేకుండా వ్యవహరిస్తున్నారు. చిన్న కాలువ పనులు కూడా చేయలేనప్పుడు పంచాయతీ ఎందుకు పంచాయతీ కి అధికారులు ఎందుకు అని స్థానికులు ఆగ్రహించుకుంటున్నారు. అధికారులు వచ్చి చూసిన పట్టించుకోకుండా పాదచారులకు ఇబ్బంది కలిగిస్తున్నారు. అధికారులు వెంటనే స్పందించి కాలువని మరమత్తులు చేయగలరని మనవి చేస్తున్నారు.

9న జీడిపిక్కల ధర కోసం రౌండ్‌టేబుల్ సమావేశం

విశాలాంధ్ర-పలాస: జీడిపిక్కల గిట్టుబాటు ధర కోసం కొనుగోలు కేంద్రాల ఏర్పాటుపై సెప్టెంబరు 9న విజయవాడ ప్రెస్‌క్లబ్‌లో రౌండ్‌టేబుల్ సమావేశం నిర్వహిస్తున్నట్లు పలు ప్రజాసంఘాల నాయకులు పేర్కొన్నారు. ఈ మేరకు గురువారం పలాస మండలం బొడ్డపాడు అమరవీరుల స్మారక భవనంలో దేశభక్తి ప్రజాతంతర ఉద్యమం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు శాలిని వీరాస్వామి అధ్యక్షతన నిర్వహించిన రౌండ్ టేబుల్ సమావేశంలో వామపక్షాలు, ప్రజాసంఘాలు, జీడిపిక్కల రైతు సంఘాలు పాల్గొని గోడపత్రిక విడుదల చేశారు. ఈ సందర్భంగా పౌరహక్కుల సంఘం నాయకులు పత్తిరి దానేష్ మాట్లాడుతూ దీర్ఘకాలిక ఉద్యమాల ద్వారానే జీడిపిక్కల గిట్టుబాటు ధర కొనుగోలు కేంద్రాలు సాధ్యపడతాయన్నారు. అధికార పార్టీ, ప్రతిపక్ష పార్టీలు రానున్న ఎన్నికల మేనిఫేస్టోలో జీడి గిట్టుబాటు ధర, కొనుగోలు కేంద్రాలు, జీడిపిక్కల కార్పొరేషన్‌ను ఏర్పాటు చేస్తామని స్పష్టమైన హామీ ఇవ్వాలని, తద్వారా రైతులకు న్యాయం జరుగుతుందని అన్నారు. రైతు అనుకూలక వ్యవసాయ చట్టాలు తీసుకురావాలని, తమ ఎన్నికల ప్రణాళికలో ఈ అంశాలు ప్రవేశపెట్టి రైతాంగానికి హామీ ఇవ్వాలని డిమాండ్ చేశారు. సిపిఐ ఎం.ఎల్ న్యూడెమోక్రసీ, సిపిఐ ఎం.ఎల్ లిబరేషన్ నాయకులు రామారావు, దుశ్యంత్, వినోద్‌లు మాట్లాడుతూ దీర్ఘకాలిక ప్రజా ఉద్యమాల ద్వారానే రైతులకు న్యాయం జరుగుతుందని, జీడిపిక్కలకు గిట్టుబాటు ధర సాధ్యపడుతుందని అన్నారు. ప్రజాకళామండలి సభ్యులు నీలకంఠం, ఉత్తరాంధ్ర మహిళా సంఘం నాయకురాలు అరుణ, రైతాంగ సాధన కమిటీ సభ్యులు శ్రీరాములు ప్రసంగించారు. 9న విజయవాడలో జరిగే రౌండ్‌టేబుల్ సమావేశానికి అందరు హాజరై సభను విజయవంతం చేయాలని కోరారు.

సాగు నీరు అందక రైతులు ఇబ్బందులు

విశాలాంధ్ర-జలుమూరు: వంశధార నదికి 10 అడుగుల దూరంలో ఉన్న నందవరం పంచాయతీ పంట పొలాలకు సాగునీరు అందక అనేక ఇక్కట్లు పడుతున్నామని జలుమూరు మండలం అందవరం పర్లాం పంచాయతీ పరిధిలో రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గతంలో వంశధార నది సురవరం వద్ద జలుమూరు సింగరాజులు ఏర్పాటు చేసిన ఓపెన్ హెడ్ ఛానల్ ద్వారా పుష్కలంగా సాగునీరు అందేదని, నేడు అది మూతపడ్డాక వంశధార నదికి 1980లో వచ్చిన భారీ వరదల నుండి ఈరోజుకి అవసరమైన సాగునీరు అందడం లేదని మాజీ సర్పంచ్ వేగాల జగన్నాథం అన్నారు. ఇటీవల పోలాకి ఛానల్ ద్వారా 90 వేల రూపాయలతో తాత్కాలిక కాలువ పూడికతీతలు జరిగాయని, అయినా సాగునీటి కష్టాలు తప్పలేదని అన్నారు. ప్రస్తుతం వంశధార నది సమీపంలోనున్న పంటపొలాలు పూర్తిగా ఎండిపోతున్నాయని విద్యుత్తు మోటార్లతో సాగునీరు అందిద్దామంటే విద్యుత్ సరఫరా సక్రమంగా ఉండడం లేదని జగన్నాథంతోపాటు పలువు రైతులు ఆందోళన చెందారు. ఇప్పటికైనా పాలకులు పరిశీలించి ఈ ప్రాంత రైతాంగానికి న్యాయం చేయాలని రైతులు కోరారు.

ట్రక్కు ఢీకొని తాపీ మేస్త్రి దుర్మరణం

- రాఖీ పండుగ రోజు విషాదం

విశాలాంధ్ర-ఎచ్చెర్ల: రాఖీ పండుగ రోజు ఆ కుటుంబంలో విషాదం చోటు చేసుకుంది భార్యతో ఆమె సోదరులకు రాఖీ కట్టించేందుకు తీసుకువెళ్లి తిరిగి వస్తుండగా లగేజీ ట్రక్కు ఢీకొని సంఘటనలో భర్త దుర్మరణం చెందాడు. ఈ సంఘటన ఎచ్చెర్ల మండలం చిలకపాలెం వద్ద గురువారం జరిగింది. వివరాల్లోకి వెళితే... రణస్థలం మండలం జేఆర్ పురం పంచాయతీ గొల్లపేట గ్రామానికి చెందిన బేత సంతోష్ కుమార్ (38) తన భార్యతో ఆమె తమ్ముళ్లకు రాఖీ కట్టించేందుకు మోటారు ద్విచక్ర వాహనంపై పొందూరు మండలం తానేం గ్రామానికి గురువారం ఉదయం వెళ్ళాడు. అత్తవారింట్లో ఆనందంగా గడిపి మధ్యాహ్నం భోజనం కూడా అక్కడే ముగించి భార్య పిల్లలతో తిరిగి పయనమయ్యాడు. ఎచ్చెర్ల మండలం చిలకపాలెం ఫ్లైఓవర్ బ్రిడ్జి సర్వీసు రోడ్డులో రణస్థలం వైపు వెళుతుండగా ముందు వెళ్తున్న లగేజ్ ట్రక్కు ఒక్కసారిగా పక్కకు జరిగింది దీంతో వెనకనుంచి వెళ్తున్న మోటారు ద్విచక్ర వాహనం బలంగా ఢీకొని తలకు బలంగా గాయం కావడంతో ఆయన అక్కడే మృతి చెందాడు. భార్య శ్రావణి, కుమారుడు రేవంత్ కుమార్, కుమార్తె గ్రీష్మ సురక్షితంగా బయటపడ్డారు. తాపీ మేస్త్రిగా జీవనం సాగిస్తున్న సంతోష్ కుమార్ మృతితో ఆ కుటుంబం వీధిన పడినట్లు అయింది. శవ పంచాయితీ నిర్వహించి పోస్టుమార్టం నిమిత్తం శ్రీకాకుళం సర్వజనాసు పత్రికి తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

'ఆడుదాం ఆంధ్ర'కు 15 సం॥లు వయస్సు దాటిన వారు మాత్రమే అర్హులు

- స్టేట్ లెవల్లో నవంబరు 4వ తేదీ నుంచి 8వ తేదీ వరకు విశాఖపట్నంలో పోటీలు
- కలెక్టర్ శ్రీకేష్ లాఠకర్

విశాలాంధ్ర-శ్రీకాకుళం స్పోర్ట్స్/క్రైం: ఆడుదాం ఆంధ్ర అక్టోబరు 2వ తేదీ నుంచి నవంబరు 8 వ తేదీ వరకు గ్రామ సచివాలయం నుంచి స్టేట్ లెవెల్ వరకు ఐదు విభాగాలలో యువతీ, యువకులకు క్రీడా పోటీలను అందులో కబాడీ, వాలీబాల్, ఖోఖో, బ్యాడ్మింటన్ మరియు క్రికెట్ విభాగాలలో గ్రామ సచివాలయం పోటీలలో పాల్గొని ఎవరైతే విన్నర్స్ గా ఉంటారో వారికి స్పోర్ట్స్ కిట్స్ ఉచితంగా ఇవ్వడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ శ్రీకేష్ లాఠకర్ అన్నారు. అక్టోబర్ రెండవ తేదీ నుంచి నవంబరు 8వ తేదీ వరకు జరుగు సచివాలయం లెవెల్ నుండి రాష్ట్రస్థాయి వరకు జరుగు బోవు ఆడుదాం ఆంధ్ర టోర్నమెంట్ పై జిల్లాలోని అన్ని మండల అభివృద్ధి అధికారులకు, మండల ఎడ్యుకేషన్ అధికారులు, జిల్లా స్థాయి అధికారులతో గురువారం టెలీ కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించినారు. ఈ సమీక్షలు మండల లెవెల్ అభివృద్ధి అధికారులు వారి మండలంలో ఆడుదాం ఆంధ్ర టోర్నమెంట్లో క్రీడలను నిర్వహించుటకు సచివాలయము మరియు మండల స్థాయిలో అవసరమైన సదుపాయాలు అలాగే గ్రౌండ్ ల స్థితిగతులపై చర్చించి వారికి తగు సూచనలు అందజేశారు. అదేవిధంగా సంబంధింత మండలాలలో ఉన్నటు వంటి ఎంఈవోలు, పాఠశాల ప్రధానోపాధ్యా యులు, వ్యాయామ ఉపాధ్యాయుల తో చర్చించి శాప్ విజయవాడ వారి ద్వారా పంపబడి నటువంటి మాస్టర్ డేటాను పూర్తిచేసి సెట్‌శ్రీ కార్యాలయం మరియు కలెక్టర్ వారి కార్యాలయానికి రెండు రోజులలోపు పంపవలసిందిగా ఆదేశించారు. ఈ టెలి కాన్ఫరెన్స్ నందు జాయింట్ కలెక్టర్ ఎం నవీన్, సీఈవో, సెట్ శ్రీ ప్రసాద చీఫ్ కోచ్ డాక్టర్ కే శ్రీధర్‌రావు కూడా హాజరయ్యారు. సీఈవో మరియు చీఫ్ కోచ్‌కి మండల అభివృద్ధి అధికారుల తోటి సమన్వయం చేసుకుంటూ ఆ డేటా మాస్టర్ డేటాను రెండు రోజుల్లో తెప్పించవలసిందిగా ఆదేశించినారు.

575 మంది సభ్యులకు రూ.77 కోట్ల రుణాలు మంజూరు

డీఆర్‌డీఏ పీడీ విద్యాసాగర్

విశాలాంధ్ర-పలాస : రాష్ట్ర ప్రభుత్వం మహిళలకు అండగా ఉండేందుకు ఉన్నత పథకం ప్రవేశ పెట్టిందని, దీనిద్వారా ఇప్పటి వరకు 575 మంది సభ్యులకు 77 కోట్ల రూపాయలు రుణాలు మంజూరు చేయడం జరిగిందని జిల్లా డిఆర్‌డిఏ పి.డి విద్యాసాగర్ అన్నారు. గురువారం పలాస స్త్రీ నిధి భవనంలో ఐకెపి ఆధ్వర్యంలో సోంపేట క్లస్టర్ పరిధిలో ఉన్న ఐకెపి, ఎపిఎంలు, సిసిలు, అకౌంటెంట్లతో నిర్వహించిన సమీక్షా సమావేశంలో పాల్గొన్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీ మహిళలకు అండగా ఉండాలనే ఉద్దేశ్యంతో సుమారు 4 లక్షల రూపాయల వ్యయంతో ఆటోలు కొనుగోలు చేసి అందజేశా మని, ఇచ్చిన రుణాలకు సున్నా శాతం వడ్డీ అని తెలిపారు. స్త్రీ నిధి రుణాలకు సంబంధించి సోంపేట క్లస్టర్ పరిధిలో 6600 మంది సభ్యులకు 33 కోట్ల రూపాయలు లక్ష్యం కాగా ఇప్పటి వరకు 2735 మంది సభ్యులకు 15 కోట్ల రూపాయలు రుణాలు మంజూరు చేయడం జరిగిందని తెలిపారు. క్లస్టర్ పరిధిలో రూ.18.76 కోట్ల రూపాయలు వసూలు చేయాల్సి ఉండగా ఇప్పటి వరకు 16.72 కోట్ల రూపాయలు వసూలు చేయడం జరిగిందని తెలిపారు. క్లస్టర్ పరిధిలో 10045 డ్వాక్రా సంఘాలుండగా అందులో 65.04 గ్రేడ్-ఎ, 3002 గ్రేడ్-బి, 510 గ్రేడ్-సికు ఎంపిక చేశామని, ఏ గ్రేడ్‌కు 20 లక్షలు, బి.గ్రేడ్‌కు 15 లక్షలు, సి గ్రేడ్‌కు 10 లక్షల చొప్పున్న బ్యాంకు రుణాలు మంజూరు చేయడం జరుగుతుందని అన్నారు. సభ్యుల నుంచి రుణాలు వసూళ చేసేందుకు పేటిఎం ద్వారా జరుగుతుందని, సెల్‌ఫోన్ యాప్‌ను సిసిలు, సిఎఫ్‌లకు పంపిణీ చేశామని తెలిపారు. కార్యక్రమం లో సోంపేట ఎరియా కోఆర్డినేటర్ కె.మోహనరావు, స్త్రీ నిధి ఎజిఎం సత్యన్నారాయణ, లైవ్ స్టాక్ డిపిఎం డాక్టర్ సన్యాసిరావు, ఉన్నతి డిపిఎం శ్రీధర్, ఐటిడిపిఎం కళ్యాణి చక్రవర్తి, జీవనోపాధి ఎపిఎం ఈశ్వరరావు, జిల్లా ఎల్.సి కోఆర్డినేటర్ బసవరాజు, పలాస ఎపిఎం మల్లేశ్వరరావు, వజ్రపుకొత్తూరు ఎపిఎం జాంబవతి, కవిటి, ఇచ్ఛాపురం, సోంపేట, కంచిలి ఎపిఎంలు, గోవిందరావు, ప్రసాదరావు, రవణమ్మ, ఉమారాణి, స్త్రీనిది మేనేజర్ రాము, సిపిలు, అకౌంటెంట్లు పాల్గొన్నారు.

భావితరాల కోసం బాటలు వేస్తున్నారు : ఎంపిపి ప్రతినిధి ఉదయ్‌కుమార్

విశాలాంధ్ర-వజ్రపుకొత్తూరు: పలాస నియోజకవర్గంలో భవిష్యత్ తరాల కోసం రాష్ట్ర మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు బాటలు వేస్తున్నారని, మత్స్యకారుల జీవనోపాధి కోసం ఎంతగానో కృషి చేస్తున్నారని ఎంపిపి ప్రతినిధి ఉప్పరపల్లి ఉదయ్‌కుమార్ అన్నారు. గురువారం మండలం మెట్టూరు, వంకులూరు, గుణుపల్లి గ్రామ పంచాయితీల్లో జెసిఎస్ బృందంతో పర్యటించి ప్రజల సమస్యలు తెలుసుకొని సలహాలు సూచనలు అందజేశారు. ఈ సందర్భంగా జెసిఎస్ కన్వీనరు వడ్డి కరుణాకర్ మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వం అందజేస్తున్న సంక్షేమ పథకాలు అర్హత ఉన్న ప్రతి ఒక్కరికి అందేవిధంగా చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. మత్స్యకారులు జీవనోపాధి కోసం కుటుంబాలను విడిచి వలసలు పోతున్నారనే వారి కోసం మంచినీళ్లపేట వద్ద జెట్టి, మూలపేట వద్ద పోర్టు నిర్మాణానికి మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు శ్రీకారం చుట్టారని అన్నారు. ఉద్దాన ప్రాంత కిడ్నీ రోగుల కోసం పలాసలో 200 పడకల ఆసుపత్రితో పాటు కిడ్నీ పరిశోధన కేంద్రం నిర్మాణం పూర్తి కావచ్చుందని, త్వరలో ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డి చేతుల మీదుగా ప్రారంభించేందుకు సిద్ధంగా ఉందని, దీని నిర్మానం వెనుక మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు కృషి ఎంతో ఉందని అన్నారు. ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టి తనదంటూ ఒక మార్కును వేసుకున్నారని కొనియాడారు. కార్యక్రమంలో సర్పంచ్ జోగి అప్పారావు, లక్ష్మీనారాయణ, విప్ రాజారావు, నిరంజన్, మోహన్, శ్రీనులు పాల్గొన్నారు.

మహిళలపై జరుగుతున్న దాడులకు సంఘటిత ప్రతిఘటనే సమాధానం

విశాలాంధ్ర-శ్రీకాకుళం టౌన్: మహిళల పైన దాడులు ఆకృత్యాలు రోజురోజుకీ పెరుగుతున్నాయి కులం పేరు మతం పేరుతో దాడులు పెరుగుతున్న నేపథ్యంలో, మనువాద శక్తులు ఆట కట్టించాలని అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం రాష్ట్ర అధ్యక్షులు బి.ప్రభావతి పిలుపునిచ్చారు. నగరంలోని ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో శ్రీ లక్ష్మి 32వ వర్ధంతి సభ సందర్భంగా ఆమె ముఖ్య వృత్తగా ఈసందర్భంగా, మహిళలపై హింస ప్రతిఘటన అనే అంశంపై మాట్లాడుతూ మహిళల మీద జరుగుతున్న దాడుల్ని ఐక్యతతోను ఎదుర్కోవాలని భారత దేశంలో మహిళల మీద జరుగుతున్న రోలింగ్‌నీ నివారించే మార్గాలు కనుకోవాలని అన్నారు. ఒకవైపు భారత మాతాకీ జై అంటూనే భారత మహిళల మీద దాడులు చేయడం అన్యాయమన్నారు. మహిళలు కేవలం వంటింటికి పరిమితం కాకుండా అన్ని రంగాల్లో ముందుకు రావాలని పిలుపునిచ్చారు. మహిళా సంఘం జిల్లా కన్వీనర్ అల్లాడ లక్ష్మి మాట్లాడుతూ మహిళల మీద దాడులు తీవ్రంగా పెరుగుతున్నాయని అన్నారు. శ్రామిక మహిళా జిల్లా కన్వీనర్ కే నాగమణి మాట్లాడుతూ ఇంటర్ బైట ఎంతో చాకిరి చేస్తున్న మహిళలకు గుర్తింపులేదన్నారు. ఈ కార్యక్రమానికి శ్రీదేవి పాణిగ్రాహి అధ్యక్షత వహించగా, డిగ్రీ కాలేజ్ ప్రిన్సిపల్ కే సూర్యచంద్రరావు, మహిళా సంఘం జిల్లా కమిటీ సభ్యులు ఎం లలిత, డిగ్రీ కాలేజ్ తెలుగు విభాగా అధిపతి జ్యోతిలక్ష్మి బోటనీ లెక్చరర్ ఎస్ రుద్రమరాణి, మధ్యాహ్న భోజన కార్మిక సంఘం జిల్లా నాయకులు అల్లు మహాలక్ష్మి, అంగన్వాడి జిల్లా అధ్యక్షులు కే కళ్యాణి, గరిమెళ్ళ విజ్ఞాన కేంద్రం జిల్లా అధ్యక్షులు విజికె మూర్తి వారి కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

ఆక్సిడెంట్ కేసుల డేటా నిర్ణీత సమయంలో దాఖలు చేయాలి

- గ్రేవ్ కేసులు దర్యాప్తు వేగవంతం
- ఎస్పీ జి.ఆర్.రాధిక

విశాలాంధ్ర-శ్రీకాకుళం స్పోర్ట్స్/క్రైం: రోడ్డు ప్రమాదాలు కేసుల్లో 48 గంటల్లో మొదటి ఆక్సిడెంట్ నివేదిక, 50రోజుల్లో మధ్యంతర నివేదిక, 90 రోజుల్లో ఫైనల్ నివేదికలను సంబంధిత దర్యాప్తు అధికారులు జిల్లా లీగల్ సర్వీస్, కోర్టు, ప్రమాద భీమా సంస్థలకు సమర్పించాలని జిల్లా ఎస్పీ జి.ఆర్.రాధిక పోలీసు అధికారులను ఆదేశించారు. గురువారం ఉదయం జిల్లా పోలీసు కార్యాలయం లో జిల్లాలో నమోదైన గ్రేవ్, ఎస్సి, ఎస్టి, పోక్సో, అత్యాచారం, హత్య మున్నగు కేసులు, దర్యాప్తు, ఆస్తి సంబంధిత నేరాలలో రికవరీ, ముద్దాయిలు అరెస్టులపై, సర్కిల్ వారీ పోలీసు అధికారులతో ఎస్పీ సమీక్ష నిర్వహించి ప్రాధన్యత కేసులపై ప్రత్యేక దృష్టి పెట్టాలని పలు కీలక అంశాలపై దిశ నిర్దేశాలు చేశారు. ఇందులో భాగంగా వర్చువల్ ద్వార సుప్రీమ్ కోర్టు మార్గదర్శకాలు మేరకు రోడ్డు ప్రమాదాలు కేసుల దర్యాప్తుపై యస్ఐలకు సూచనలు జిల్లా ఎస్పీ జి అర్ రాధిక చేశారు. అపరిష్కృతంగా ఉన్న తీవ్రమైన(గ్రేవ్) నేరాలులో సమగ్రమైన దర్యాప్తుతో కేసులు వేగవంతంగా పరిష్కరించాలని ఎస్పీ పోలీసు అధికారులను ఆదేశించారు. ఈమేరకు కేసులు పూర్వపరాలపై ఆరా తీసి, ఎస్పీ అధికారులతో మాట్లాడుతూ హత్య కేసులు, పోక్సో, రేప్ కేసులు, ప్రాపర్టీ కేసులు నియంత్రణకు చర్యలు చేపట్టాలని ఆదేశించారు. కేసుల ఛేదింపునకు, పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని కోరారు. దర్యాప్తు వేగవంతం చేసి కోర్టులో అభియోగ పత్రాలు వీలైనంత వేగంగా దాఖలు చేయాలని సూచించారు. పాత నేరస్తుల నిఘా ఏర్పాటుచేసి వారి ఉనికిని తెలుసుకోవాలన్నారు. పోక్సో కేసులో దర్యాప్తులో జాగ్రత్తలు పాటిస్తూ నేరస్తులకు శిక్ష పడేటట్లు దర్యాప్తు జరపాలని ఎస్పీ సూచించారు. ఎస్సి, ఎస్టి కేసుల్లో దర్యాప్తు, కేసు ఫైల్ నిర్వహణ, సాక్షులు విచారణ జరిపించి బాధితులకు న్యాయం చేయాలని ఎస్పీ స్పష్టం చేశారు. నైట్ బీట్స్ భలోపేతం చేసి అధికారులు తరుచుగా తనిఖీలు నిర్వహించాలని పేర్కొన్నారు. ముఖ్య కూడళ్ళు, ప్రభుత్వ, ప్రైవేట్ కార్యాలయాలలో, షాపింగ్ కాంప్లెక్స్, బ్యాంక్ లు, వ్యాపార సముదాయాల, దేవాలయాల వద్ద సీసీ కేమెరాలు ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ సమావేశంలో ఆదనపు ఎస్పీలు టిపి విఠలేశ్వర్, జె. తిప్పేస్వామి, డిఎస్పీలు డి.బాల చంద్ర రెడ్డి, వై. శృతి, ఎస్. బాల రాజు, డి. విజయకుమార్, జిల్లా వ్యాప్తంగా ఉన్న సర్కిల్ ఇన్స్పెక్టర్స్ పాల్గొన్నారు.

రీసర్వే రికార్డులను జేసీ పరిశీలన

విశాలాంధ్ర-నరుబుజ్జిలి: మండలంలో జరిగిన భూ సర్వేలకు సంబంధించిన రెవెన్యూ ఫైళ్లను జాయింట్ కలెక్టర్ మల్లారపు నవీన్ పరిశీలించారు. రీసర్వేల సంబంధించి గ్రీవెన్స్ లో ఇచ్చిన కంప్లైంట్స్ ను పరిశీలించి తహశీల్దార్ వారి కార్యలయంలో ఎమ్మార్వో రమేష్ కు వివరణ అడిగి తెలుసుకున్నారు. వివిధ గ్రామాలకు సంబంధించిన రీసర్వే రికార్డులను పరిశీలించారు. అనంతరం మండలంలోని సరుబుజ్జిలి అంగన్వాడి కేంద్రాన్ని పరిశీలించి, కాసేపు పిల్లలతో ముచ్చటించారు. అంగన్వాడీ కార్యకర్తలు పిల్లల విషయంలో బాధ్యతతో మెలగాలని, పౌష్టికాహారం విషయంలో కాంప్రమైజ్ అవ్వడానికి వీలులేదని తెలియజేశారు. పరిసరాలు శుభ్రంగా ఉంచుకోవాలని పిల్లల ఆరోగ్యం విషయంలో శ్రద్ధ వహించాలని అన్నారు. అనంతరం "ఆడుదాం ఆంధ్ర" సంబంధించిన షెడ్యూల్ గూర్చి అడిగి తెలుసుకున్నారు. అన్ని సచివాలయలు కవర్ అయ్యే విధంగా ఆటలు షెడ్యూల్ తయారు చేసి, తదుపరి మండలస్థాయి క్రీడలు పోటీ షెడ్యూల్ తయారు చేశామని, కబడి, క్రికెట్, కోకో, వాలీబాల్, బట్మింటాన్ వంటి ఐదు రకాల క్రీడలు నిర్వహించినట్లు ఎంపీడీవో మోహన్ కుమార్ తెలియజేశారు. అయితే మండలాధి కారులు తీరుపై మరి కొందరు అసహనం వ్యక్తం చేశారు. తాసిల్దారి వారి కార్యాలయంలో ఎంపిక చేసిన రికార్డులు మాత్రమే పరిశీలిస్తే ఫలితం ఉండదని, అవతారాబాద్ గ్రామానికి సంబంధించిన రికార్డులను, పాసు బుక్ లను జెసి దృష్టికి తీసుకెళ్లవలసి ఉందని అన్నారు. పాస్ పుస్తకాల తప్పులు సరి చేయడం కోసం పలుమార్లు మండల అధికారులకు తెలియజేసిన సరైన స్పందన లభించడం లేదని, జగన్మోహన్ రెడ్డి ప్రతిష్టాత్మకంగా చేపడుతున్నటువంటి భూ సర్వేలో అధికారుల మరియు సిబ్బంది నిర్లక్ష్యం వల్ల ప్రభుత్వానికి చెడ్డపేరు తెచ్చే విధంగా ఉందని, అందుకు భూయాజమానులకు ఇచ్చిన పట్టాదారు పాసు పుస్తకాలను నిదర్శనంగా చూపిస్తామని రొట్ట వలస సర్పంచ్ ప్రతినిధి మూడడ్ల రమణ తెలియజేశారు.

ఐటెప్ సమావేశానికి బిఆర్‌ఏయు వీసీకి ఆహ్వానం

విశాలాంధ్ర-ఎచ్చెర్ల: మైసూర్ (కర్ణాటక)లో సెప్టెంబర్ రెండవ తేదీన జరగనున్న నాలుగేళ్ల సమీకృత ఉపాధ్యాయ విద్యా కార్యక్రమం (ఐటిఈపి)పై జాతీయస్థాయిలో జరగనున్న కార్యక్రమానికి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ యూనివర్సిటీ విసి ప్రొఫెసర్ నిమ్మ వెంకటరావును ఆహ్వానించారు. మైసూర్ లోని రీజనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఎడ్యుకేషన్ ఆర్ఐఈలో దక్షిణ భారతదేశంలోని ఐదు రాష్ట్రాలు ఒక కేంద్రపాలిత ప్రాంతాల్లోని 11 విద్యాసంస్థలు యూనివర్సిటీల విసిలు, డైరెక్టర్లు, రిజిస్ట్రార్లు పలువురు విద్యారంగా నిపుణులు ఈ కార్యక్రమంలో పాల్గొననున్నారు. వీరితోపాటు కేంద్ర మానవ వనరుల మంత్రిత్వ శాఖ అధికారులు, ఎన్సిటిఈ ప్రతినిధులు హాజరుకానున్నారు. ఈ సమావేశంలో నాలుగేళ్ల సమీకృత విద్యకు సంబంధించి కరికులం సిలబస్ రూపకల్పన ఉపాధ్యాయ విద్యా మండలి నియమ నిబంధనలకు తుది రూపం ఇవ్వనున్నారు. ఇటీవల జాతీయ స్థాయిలో 127 కేంద్రాల్లో నిర్వహించిన ప్రవేశ పరీక్షకు 12వేలు మంది హాజరు కాగా గత నెల 25వ తేదీన ఫలితాలు విడుదల చేశారు. అలాగే అంబేద్కర్ యూనివర్సిటీలో బిపి బిఈడి, బీఎస్సీ బీఈడీ కోర్సులను ప్రస్తుత విద్యా సంవత్సరం నుంచే ప్రారంభించనున్నారు.

కంప్యూటర్ పరిజ్ఞానం చాలా అవసరం

విశాలాంధ్ర-హిరమండలం : ప్రభుత్వ ఉన్నత పాఠశాల హిరమండలంలో అధునాతనమైన కంప్యూటర్ ల్యాబ్ ను గురువారం పాఠశాల ప్రధానోపాధ్యాయులు టి. కేశవరావు ప్రారంభించారు. కంప్యూటర్ ల్యాబ్‌లో ఒక ప్రొజెక్టర్ ,కలర్ ప్రింటర్ తోపాటు 8 కంప్యూటర్స్ కూడా ఉన్నాయని విద్యార్థులు ఈ ల్యాబ్‌ను సక్రమంగా వినియోగించుకొని భవిష్యత్తులో మంచి సాఫ్ట్వేర్ ఇంజనీర్లుగాను ఇతర ఉద్యోగాల్లోను స్థిరపడాలని తెలియజేశారు. ఈ రోజుల్లో ప్రతి రంగంలోనూ కంప్యూటర్స్ కు ప్రాధాన్యత ఉందని, అందుకు విద్యార్థులు కంప్యూటర్లో నైపుణ్యం సాధించాలని తెలియజేశారు. హిరమండలం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో కంప్యూటర్స్ మరియు ఎలక్ట్రానిక్స్ సంబంధించిన ఒకేషనల్ కోర్సులు ఉన్నాయని,పదవ తరగతి చదువుతున్న విద్యార్థులు ఒక పేపర్ గా ఈ కోర్సులను ఎంచుకొని భవిష్యత్తులో ఉద్యోగ అవకాశాలు సులభంగా పొందడానికి అవకాశం ఉంటుందని తెలియజేశారు. అంతేకాక మన ప్రభుత్వము పాఠశాల విద్యకు ఎంతో ప్రాధాన్యత ఇచ్చి వేలాది కోట్ల రూపాయలు ఖర్చు చేసి విద్యార్థులకు అనేక సౌకర్యాలను అందజేస్తుందని అందుకు విద్యార్థులందరూ ఈ సౌకర్యాలను వినియోగించుకుని మంచి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని తెలియజేశారు. పాఠశాల విద్యా కమిటీ చైర్మన్ కృష్ణవేణి మాట్లాడుతూ విద్యార్థులు కంప్యూటర్ నేర్చుకోవడం ద్వారా మెరుగైన ఉపాధి అవకాశాలను పొందవచ్చునని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు అరుణ, స్టాఫ్ సెక్రటరీ క్రాంతి, ఇతర ఉపాధ్యాయులు వేనమ్మ, కృష్ణ, బాలామణి, జగదీష్ ప్రసాద్‌లు పాల్గొన్నారు.

పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత

- సమన్వయకర్త వి.మనోహరి

విశాలాంధ్ర-శ్రీకాకుళం రూరల్: గ్రామీణ ప్రాంతాలలో పర్యావరణ పరిరక్షణ అందరి భాద్యతని ఏలూరు జిల్లా దెందులూరు లోని గ్రామదీప్, కొవ్వలి ట్రస్టులకు చెందిన సమన్వయకర్త వి.మనోహరి అన్నారు. గాయత్రి కాలేజీ ఆఫ్ సైన్స్ అండ్ మేనేజ్ మెంట్ కళాశాల యాజమాన్యం 'గ్రామీణ ప్రాంతంలో పర్యావరణ పరిరక్షణ పై విద్యార్థుల కు అవగాహనా కోసం ఏర్పాటు చేసిన కార్యక్రమం లో ఆమె ముఖ్య అతిథి గా పాల్గొని 'గ్రామాన్ని ఒక కుటుంబం గా తీసుకొని, ప్రతీ ఒక్కరు స్వంత భాధ్యత గా పర్యావరణ పరిరక్షణ కోసం కృషి చేస్తే ఆరోగ్య వంత మైన సమాజ సృష్టి జరుగుతుందని 'అన్నారు. అనంతరం ఆమెను కళాశాల ప్రిన్సిపాల్, డాక్టర్ పుల ఖండం శ్రీనివాస్ డైరెక్టర్ సంయుక్త తదితరులు ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమం లో ఐక్యూఏసి సమన్వయకర్త డా. మార్థండ కృష్ణ, కె. వి. వి. సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

విజ్ఞాన వేదికలు పాఠశాల సముదాయాలు

విశాలాంధ్ర-సంతబొమ్మాళి : ఉపాధ్యాయులు తమ విషయ పరిజ్ఞానం ను పంచుకునే అద్భుత వేదికలు పాఠశాల సముదాయ సమావేశాలు అని మండల విద్యాశాఖాధికారి జలుమూరు చిన్నవాడు అన్నారు. సంతబొమ్మాళి ,కోటబొమ్మాళి సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయుల పాఠశాల సముదాయ సమావేశాలు ప్రభుత్వ ఉన్నత పాఠశాల, సంతబొమ్మాళి లో చైర్మన్ బరాటం కామరాజు ఆధ్వర్యంలో జరిగాయి. ఈ సందర్భంగా కామరాజు మాట్లాడుతూ ఈ సమావేశాలలో పొందిన నూతన పరిజ్ఞానాన్ని తరగతి గదులలో అన్వయించాలని కోరారు. వినూత్న బోధనా విధానాలు, వివిధ మదింపు పద్ధతులు, ప్యానెల్ బోర్డుల వినియోగం గూర్చి రిసోర్స్ పర్సన్స్ బాడాన రాజు, ఎం.శ్రీనివాసరావు వివరించారు. ఈ సమావేశంలో ఉపాధ్యాయులు కొప్పల భానుమూర్తి, టి.చందనరావు, ఆర్. మురళీధర్ రావు, కె.తవిటి రెడ్డి, శ్రీనివాస రావు, విష్ణు, నూకరాజు, ఆర్. శివ ప్రసాద్, ఎస్.రామారావు, ఎస్.సంజీవ రావు మరియు రెండు మండలాల సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

భూముల సమగ్ర రీసర్వేపై సమావేశం

విశాలాంధ్ర-సంతబొమ్మాళి : ఈ మండలం మరువాడ పంచాయతీలో సోమవారం నుండి రిసర్వే నిర్వహించడం జరుగుతుందని ఆర్ఐ మౌళి అన్నారు. రైతులు తమ భూ సమస్యలను పరిష్కరించుకొనేందుకు అవకాశం ఉంటుందని అన్నారు. ఈకార్యక్రమంలో స్థానిక సర్పంచ్ సూరాడ.ధనలక్ష్మి, ఎంపీటీసీ సూరాడ రాజారావు, మరువాడ వైస్సార్ పార్టీ ఇంచార్జి గంట. ఈశ్వరావు, గంట కుమార్, మత్స్యకార సొసైటీ అధ్యక్షులు సూరాడ.జోగారావు, వి.ఆర్.ఓ లు, సాయి, పిరియా రమణ, వాల%శీ%టీర్ లు ,గ్రామ పెద్దలు, తదితరులు పాల్గొన్నారు.

ఉన్నతి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత స్పోకెన్ ఇంగ్లీష్

విశాలాంధ్ర-శ్రీకాకుళం స్పోర్ట్స్/క్రైం: ప్రభుత్వ డిగ్రీ కళాశాల పురుషులు శ్రీకాకుళం నందు గత 31 రోజులుగా ఉచిత స్పోకెన్ ఇంగ్లీష్ లైఫ్ స్కిల్స్ ప్రోగ్రాం బెంగళూరుకు చెందిన ఉన్నతి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ముగింపు కార్యక్రమం ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వహించిన ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ పి సురేఖ మాట్లాడుతూ ప్రతి ఒక్క విద్యార్థికి ఈ రోజుల్లో స్పోకెన్ ఇంగ్లీష్ లైఫ్ స్కిల్స్ చాలా అవసరమని వాటిని తమ కళాశాలలో నిర్వహించిన ఉన్నతి సంస్థకు ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కోర్స్ కాలవ్యవధిని ఇంకా పెంచితే ఎక్కువ మంది విద్యార్థులకు ఉపయోగపడుతుందని తెలియజేశారు. ఐక్యూఏసి కోఆర్డినేటర్ హరిత మాట్లాడుతూ ఇటువంటి కోర్సులు ఉన్నతి ఫౌండేషన్ వారు అందించడం ఆనందంగా ఉందని తెలిపారు. ఈ శిక్షణ కార్యక్రమం అన్ని ప్రభుత్వ డిగ్రీ, ఐటిఐ, పాలిటెక్నికల్ కాలేజీలలో నిర్వహిస్తున్నామని సంస్థ ప్రతినిధి రంజిత్ కుమార్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జువాలజీ అధ్యాపకులు రవిబాబు అర్థశాస్త్ర అధ్యాపకులు సిహెచ్ రామమూర్తి, ఇతర అధ్యాపకులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

టాక్ ఆన్ క్రాస్ కటింగ్ ఇష్యూస్-న్యూక్లియర్ పవర్-నీడ్ ఆఫ్ ది అవర్ అనే అంశంపై ఉపన్యాసం

విశాలాంధ్ర-శ్రీకాకుళం స్పోర్ట్స్/క్రైం: ప్రభుత్వ డిగ్రీ కళాశాల (పురుషులు) శ్రీకాకుళం డిపార్ట్మెంట్ ఆఫ్ కెమికల్ సైన్సెస్ ఆధ్వర్యంలో టాక్ ఆన్ క్రాస్ కటింగ్ ఇష్యూస్-న్యూక్లియర్ పవర్-నీడ్ అఫ్ ద అవర్ అనే అంశం పై కల్పక్కమ్‌కు చెందిన సైన్స్ ఆఫీసర్ డాక్టర్ సిహెచ్ జగదీశ్వరరావు ఉపన్యాసించారు. న్యూక్లియర్ రియాక్టర్ పనిచేసే విధానం, అందులోని రకాలు, ఉపకరణాలు, ఉపయోగాలు, పరిశోధన, ఉద్యోగ అవకాశాలు అనే విషయంపై విద్యార్థినీ విద్యార్థులకు లోతైన అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పి సురేఖ అధ్యక్షులుగా వ్యవహరించారు. న్యూక్లియర్ రియాక్టర్ కు సంబంధించిన అంశాలపై నిత్యజీవితంలో ప్రతి విద్యార్థి అవగాహన కలిగి ఉండాలని ప్రిన్సిపాల్ పేర్కొన్నారు. కార్యక్రమానికి ఐక్యూఏసి కోర్డినేటర్ డాక్టర్ హరిత, కెమికల్ సైన్సెస్ విభాగాధిపతి డి.ఆదినారాయణ, డాక్టర్ రామకృష్ణ వి.రవికుమార్, డాక్టర్ వంశీకుమార్, డాక్టర్ శాంతిప్రియతో పాటు ఇతర అధ్యాపకులు మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

స్నేహ షాపింగ్ మాల్ అధినేతను పరామర్శించిన లోతుగడ్డ

విశాలాంధ్ర-పాతపట్నం : నియోజకవర్గ కేంద్రం మెయిన్ రోడ్డులో ఉన్నటువంటి స్నేహ షాపింగ్ మాల్ నిన్న రాత్రి జరిగిన షార్ట్ సర్క్యూట్ కారణంగా మంటలతో దగ్ధమైంది. ఈ విషయాన్ని తెలుసుకున్న పాతపట్నం నియోజకవర్గ పార్టీ సీనియర్ నాయకులు వైస్సార్సీపీ జిల్లా కోశాధికారి లోతుగెడ్డ తులసి వరప్రసాద్ ఘటన స్థలానికి చేరుకుని, షాపింగ్ మాల్ యాజమాన్యాన్ని పరామర్శించారు. ఆయనతో పాటు పాతపట్నం వైస్సార్సీపీ నాయకులు గంగు. వాసు, మజ్జి భుజంగారావు, రేగెటి షణ్ముఖ రావు, కోయిలాపు సంజీవరావు, దారపు రామకృష్ణ అగతముడి నాగేశ్వరావు తదితరులు ఉన్నారు.

వంశధార నూతన భవనం ప్రారంభం

విశాలాంధ్ర-హిరమండలం: మండల కేంద్రమైన హిర మండలం న్యూ బ్యారేజ్ సెంటర్ రామాలయం వద్ద నూతనంగా నిర్మించిన బిఆర్‌ఆర్ వంశధార ప్రాజెక్టు కట్టడముల విభాగం కార్యనిర్వాహక, ఉప కార్యనిర్వహక ఇంజనీర్ల కార్యాలయ భవన సముదాయాలను పాతపట్నం నియోజకవర్గ ఎమ్మెల్యే రెడ్డి శాంతి గురువారం ఉదయం ప్రారంభించారు. రాష్ట్ర జలవనరుల శాఖ ఆధ్వర్యంలో రూ.3 కోట్ల వ్యయంతో ఈ నూతన భవనాలను నిర్మించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రెడ్డి శాంతి మాట్లాడు చూ ఉత్తమ పాలన కు కెరాఫ్ అడ్రస్ మన రాష్ట్ర ముఖ్య మంత్రి వై ఎస్ జగన్ మోహన్ రెడ్డే నని వంశధార జలాశయం నిర్మాణం నకు స్వర్గీయ మాజీ ముఖ్య మంత్రి వై ఎస్ రాజశేఖర్ రెడ్డి చల్లని మనసే కారణమని మళ్ళీ జగన్ మోహన్ రెడ్డి ని ముఖ్య మంత్రి ని చేసి రాష్ట్రం మరింత అభివృద్ధి చేసుకుందామని రానున్న ఎన్నికల్లో వైస్సార్సీపీ ప్రభంజనం సృష్టిస్తుందని 175 కు 175 అసెంబ్లీ సీట్లు వైస్సార్సీపీని ప్రజలు గెలిపించుకుంటున్నారని ఈ సందర్భంగా కొనియాడారు. ఈ కార్యక్రమం లో వైస్సార్సీపీ మండల కన్వీనర్ మీసాల వెంకట్ రామకృష్ణ, వంశధార కట్టడాలు విభాగం ఎస్ఈ డోల తిరుమలరావు, ఈఈ ఎంవి రమణ, డిఈఈలు, ఏఈఈలు, సర్పంచ్ దేవుదల, సుందరమ్మ పోలయ్య, పీఏసీఎస్ చైర్మన్ అంద వరం వెంకట్ సురేష్, మీసాల రామారావు, నక్క ఆనంద్, యాందవ ప్రసాద్, మీసాల శంకర్, గడియా సుదీర్, వెలమల బాలరాజు, సర్పంచ్ వి చిరంజీవి, మీసాల భాస్కర్‌రావు, టి మాధవ్ రెడ్డి, వైస్సార్సీపీ పార్టీ నాయకులు, కార్యకర్తలు వంశధార సిబ్బంది అధికారులు తదితరులు పాల్గొన్నారు.

దేశం నేతలే 'ఇసుకాసురులు'

- ఉచితం పేరుతో రూ.4వేల కోట్లు దోచేశారు
- వైసిపి జిల్లా అధ్యక్షులు, ధర్మాన కృష్ణదాస్

విశాలాంధ్ర-నరసన్నపేట: రాష్ట్ర ప్రజానీకానికి అత్యంత పారదర్శకంగా అందుబాటు ధరలో ఇసుకను అందచేస్తున్న తమ ప్రభుత్వంపై తెలుగుదేశం పార్టీకి చెందిన నాయకులు విమర్శలు చేస్తున్నారని వైసిపి జిల్లా అధ్యక్షులు, ధర్మాన కృష్ణదాస్ అన్నారు. గురువారం ఆయన ఒక ప్రకటన విడుదల చేస్తూ టిడిపి హయాంలో ఆ పార్టీకి చెందిన నాయకులు సుమారు 4వేల కోట్ల రూపాయలు ఇసుక దోపిడీకి పాల్పడ్డారని ఆరోపించారు. టిడిపి అధికారంలో వున్నప్పుడు ఇసుక ద్వారా ఎంత ఆదాయం వచ్చిందో చెప్పలేని పరిస్థితి ఉందని, అసలైన ఇసుకాసురులు వారేనని విమర్శించారు. అక్రమంగా త్రవ్వకాలను అడ్డుకున్న తహశీల్దార్, వనజాక్షిని జుట్టు పట్టుకొని కొట్టిన చరిత్ర టిడిపి నాయకులకే ఉందని తెలిపారు. కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థ ద్వారా తమ ప్రభుత్వం టెండర్ల ప్రక్రియను నిర్వహించి ప్రతీ సంవత్సరం ప్రభుత్వానికి రూ.760కోట్ల ఆదాయాన్ని తీసుకువస్తుందని స్పష్టం చేశారు. ప్రత్యేకమైన టోల్ ఫ్రీ నెంబర్లను ఏర్పాటు చేసి, ఇసుక విధానంలో ఎలాంటి లోపాలు వున్నా ప్రజలు నేరుగా ఫిర్యాదు చేసే వ్యవస్థను తీసుకువచ్చిన ఘనత వైసిపి ప్రభుత్వానికి దక్కుతుందని అన్నారు. సెబ్ లాంటి నిఘా వ్యవస్థను ప్రత్యేకంగా ఏర్పాటు చేసి, ప్రతి జిల్లాలో ప్రత్యేకంగా ఒక ఐపిఎస్ అధికారిని నియమించి, ఎక్కడా అక్రమాలు జరగకుండా చూస్తున్న వైసిపి ప్రభుత్వంపై టిడిపి నిందారోపణలు చేయటం మానుకోవాలని కృష్ణదాస్ కోరారు.

రాష్ట్ర ప్రజల సంక్షేమానికే లోకేష్ పాదయాత్ర : గౌతు శిరీషా

విశాలాంధ్ర-పలాస : నవ్యాంధ్రప్రదేశ్‌లో వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత రాష్ట్రంలో అవినీతి పెరిగిపోయిందని, వ్యవస్థలను నిర్వీర్యం చేశారని, ఇలాగే కొనసాగితే రాష్ట్రం అదోగతి పాలవుతుందని గుర్తించి రాష్ట్ర ప్రజల సంక్షేమానికే టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ పాదయాత్ర చేస్తున్నారని టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గౌతు శిరీషా అన్నారు. లోకేష్ పాదయాత్ర ప్రారంభించి గురువారం నాటికి 200రోజులు అవుతున్న సందర్భంగా ఆయన పాద యాత్రకు సంఘీభావంగా మండలం మామిడిపల్లి నుంచి పెద్దనీలావతి వరకు సుమారు 3 కిలోమీటర్లు టీడీపీ నాయకులు, కార్యకర్తలతో కలిసి గౌతు శిరీషా పాదయాత్ర చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ లోకేష్ పాదయాత్రకు ప్రజలు బ్రహ్మరధం పడుతున్నారని, పాదయాత్రలో ప్రజాసమస్యలు తెలుసుకొని ముందుకు సాగుతున్న తీరు చూసి అధికార పార్టీ నాయకులు ఎన్ని ఇబ్బందులు పెడుతున్నా వాటిని తట్టుకొని పాద యాత్ర చేస్తున్నారని అన్నారు. రానున్న ఎన్నికల్లో టీడీపీ విజయం సాధించేందుకు చంద్రబాబు నాయుడును ముఖ్యమంత్రి చేసేందుకు కార్యకర్తలు కృషి చేయాలని పిలుపునిచ్చారు. రాష్ట్ర మంత్రి డా.సీదిరి అప్పలరాజు ఆయన కోటరీ అవినీతికి చిరునామాగా నిలిచారని ఆరోపించారు. పలాస, గతంలో సోంపేట నియోజకవర్గాలను గౌతు లచ్చన్న, గౌతు శివాజీలు ఎన్నో అభివృద్ధి కార్య క్రమాలు చేపట్టారని గుర్తు చేశారు. టీడీపీ హయాం లోనే ఉద్దానం ప్రాంతం అభివృద్ధి చెందిందని, ఆ విషయం మంత్రి డాక్టర్ సీదిరి తెలుసుకోవాలని అన్నారు. కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర కార్యదర్శి వజ్జ బాబూరావు, టీడీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి పి.విఠల్, టిడీపీ రాష్ట్ర బి.సి.సెల్ ఉపాధ్యక్షులు లొడగల కామేష్‌యాదవ్, నియోజకవర్గ పరిశీలకులు అప్పల నాయుడు, కౌన్సిలర్ గురిటి సూర్యనారాయణ, టీడీపీ మండల తెలుగు యువత అధ్యక్షులు కిక్కర ఢిల్లీరావు, సర్పంచ్ కుత్తుమ్ రూప వతి, సూరాడ మోహనరావు, భావన దుర్యోదన, లబ్బ రుద్రయ్య, వడ్డి యాదగిరి, దువ్వాడ సంతోష్ కుమార్, పట్టణాధ్యక్షులు బడ్డ నాగరాజు, బి.క్రిష్ణం రాజు, టంకాల రవిశంకర్ గుప్తా, పైల చక్రధర్, దాసరి తాతారావు, డి.నర్సింహులు, శశిభూషణ్, కె.సుజాత, అంబటి రామక్రిష్ణ, అంబటి క్రిష్ణమూర్తిలతో పాటు కార్యకర్తలు పాల్గొన్నారు.

ధరలు, నిరుద్యోగ సమస్యలు పరిష్కరించడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విఫలం

విశాలాంధ్ర-శ్రీకాకుళం టౌన్: మోడీ ప్రభుత్వం నిరుద్యోగ సమస్య ను పరిష్కరించడంలో, ధరలను అదుపు చేయడంలో ఘోరంగా విఫలమైందని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బి.కృష్ణమూర్తి, సిపిఎం నగర కన్వీనర్ టి.తిరుపతి రావు లు విమర్శించారు. పార్టీ ప్రచార భేరి కార్యక్రమంలో భాగంగా గురువారం నగరంలోని దమ్మలవీధిలో జరిగిన కార్యక్రమంలో వారు మాట్లాడుతూ కార్పొరేట్లకు, బడాబాబులకు లక్షల కోట్ల రూపాయలు రాయితీలు ఇస్తూ, ప్రజలపై భారాలు వేస్తూ ప్రజా వ్యతిరేక విధానాలను అవలంభిస్తారని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రభుత్వ రంగ సంస్థలన్నింటినీ తెగనమ్ముతున్నారని, భవిష్యత్ తరాలకు బొడిగుండు చూపిస్తున్నారని అన్నారు. రాష్ట్రంలో జగన్ ప్రభుత్వం ఈ విధానాలను వ్యతిరేకించకుండా మోడీకి భజన చేస్తున్నారని ఎద్దేవాచేశారు. అధిక ధరలు తగ్గించాలని, నిత్యావసర సరుకుల ధరలు సామాన్యులకు అందుబాటులో ఉండాలని, విద్యుత్ చార్జీలు తగ్గించాలని డిమాండ్ చేశారు. విద్యుత్ చార్జీల పెంపు 7 సార్లు చేశారని ఆందోళన వ్యక్తం చేశారు. అర్హులైన దళితులకు, గిరిజనులకు 200 యూనిట్లు ఉచిత విద్యుత్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. 4వతేదీ వరకు జరిగే ఈ ప్రచార కార్యక్రమాన్ని విజయ వంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు కె.సూరయ్య, ఎల్.మహేష్, ఎం.ఎర్రయ్య, కృష్ణ బి.పుణ్యవతి రామారావు, కె.ప్రభావతి, సిహెచ్. పోలమ్మ, కృష్ణవేణి, లక్ష్మీ, రాజేశ్వరి, కుసుమ, ఏ.రాంబాబు, రత్నం తదితరులు పాల్గొన్నారు.

అన్నాచెల్లెళ్ల అనుబంధానికి ప్రతీక రాఖీ పండుగ

విశాలాంధ్ర-కవిటి: ఉన్మాదం విచక్షణ ఇలాంటి వెకిలి చేష్టలతో మానవతా విలువలు మంట గలుస్తున్న ప్రస్తుత కాలంలో రాఖీ పౌర్ణమి తన విశిష్టతను చాటి చెబుతూ సోదర ప్రేమ ప్రతిష్టకు ఎంతగానో దోహద పడుతుంది. ఈ సందర్భంగా గురువారం మండలంలోని రాఖీ పౌర్ణమి, జంధ్యాల పౌర్ణమి, శ్రావణ పౌర్ణమి ఇలా ఎన్నో రకాలుగా ప్రజలు ఆనందోత్సాహాలతో ఈ పండుగను జరుపుకున్నారు. ఉదయాన్నే తలస్నానం ఆచరించి సోదరి,సోదరులకు రాఖీ కట్టి, మిఠాయి తినిపించి రాఖీ పండుగను ఘనంగా జరుపు కున్నారు. సోదరుడు రాఖీ కట్టిన సోదరికి బహుమతులు అంద జేశారు. అలాగే ఏడాదికి వచ్చే ద్వాదశి పౌర్ణమిలో శ్రావణ పౌర్ణమికి చాలా విశిష్టత ఉంది. సాధారణంగా జంధ్యాన్ని ధరించే వారు పాతది వదలి కొత్త దానిని ధరిస్తారు. దీనినే ఉపాకర్మ అంటారు. ఉపాకర్మను యజ్ఞోపవీతంగా పిలుస్తారు. యజ్ఞోపవీతం జరిపి జంధ్యాన్ని ధరించే వారు జంధ్యాల పౌర్ణమి అయిన గురువారం కొత్త జంధ్యాన్ని స్వీకరించారు. మండలంలోని ఇలా రాఖీ పండుగతో ప్రతి ఇంటా పండగ వాతావరణం నెలకొంది.

కోటబొమ్మాళి : రక్షాబంధన్ పండుగను పురస్కరించుకొని గురువారం కోటబొమ్మాళి మండలంలో ప్రజలు పండుగను ఎంతో ఘనంగా నిర్వహించుకున్నారు. రక్షాబంధన్ అంటే చెల్లెల్లు అన్నయ్యకు అక్కలు తమ్ముళ్లకు రాఖీ కట్టి నువ్వే మాకు రక్ష అని చెప్పడం పండుగ యొక్క ముఖ్య ఉద్దేశం. రక్షాబంధన్ ఎంతో పవిత్రమైన పండుగ సోదర, సోదరీ అనుభూతిని ఈ రక్షాబంధన్ తెలియజేస్తుంది. రాఖీలు కట్టి దేవుని ఆశీస్సులు కృపాకటాక్షాలు సోదరులకు అందించాలని భగవంతులను ప్రార్థించారు. చిన్నతనం నుండే తల్లిదండ్రులు ఈ రక్షాబంధాన్ విశిష్ట తెలియజేస్తూ సోదరీ మణులు సోదరులకు రాఖీ కట్టే విధంగా పిల్లలకు తెలుగు సాంప్రదాయాలను తెలియ జేయడం విశేషం.

పలాస: రక్షాబంధన్ సందర్భంగా సోదరిల మధ్య అనుబంధానికి గుర్తుగా పండుగను జరుపుకుంటారని, అందరికన్నా వినూత్నంగా మొక్కలను రక్షిస్తామంటూ పలాస మండలం బ్రాహ్మణతర్లా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గురువారం జాతీయ హరిత దళ క్లబ్ మరియు జూనియర్ రెడ్‌క్రాస్‌ల ఆధ్వర్యంలో వృక్ష రక్షబంధన్ కార్యక్రమంను నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ఆవరణలో మొక్కలు నాటి వాటి చుట్టూ రక్షణగా కంచెను ఏర్పాటు చేశారు. మొక్కలను తమ సోదరివలే సంరక్షిస్తామంటూ వృక్షో రక్షితి రక్షతహ అనే నినాదంతో వాటికి రాఖీలు కట్టి వృక్ష రక్షాబంధన్‌ను కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు కొర్ల వైకుంఠరావు, ఎన్జీసి క్లస్టర్ కోఆర్డినేటర్ సైన్స్ ఉపాధ్యాయులు కొయ్యల శ్రీనివాసరావు, ఉపాధ్యాయులు పద్మలోచనం, ఈశ్వరరావు, రమేష్, జనార్ధనరావు, కిశోర్, రజనీకుమారి, అరుణకుమారి, లక్ష్మీబాయి, రవితేజ, కోటేశ్వరరావు, తులసీరాణిలు పాల్గొన్నారు.

యువగళంతో ప్రభంజనం అధికారం టీడీపీదే : మాజీ ఎమ్మెల్యే గుండ లక్ష్మీదేవి

విశాలాంధ్ర-శ్రీకాకుళం రూరల్: భవిష్యత్ నాయకుడు నారా లోకేశ్ బాబు అవుతారు అనడంలో ఎటువంటి సందేహం లేదని, తండ్రిని మించిన తనయుడిగా ఆయన రాణిస్తారని అనడంలో అతిశయం అన్నది అస్సలు లేనే లేదని మాజీ ఎమ్మెల్యే గుండ లక్ష్మీదేవి కితాబిచ్చారు. ప్రశంసించారు. గురువారంతో టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ చేపట్టిన యువగళం పాదయాత్ర 200 రోజులు పూర్తి చేసుకున్న సందర్భంలో ఆయనకు మద్దతుగా టీడీపీ శ్రేణులు పెద్దపాడు నుంచి సింగుపురం ప్రశాంత నగర్ కాలనీ వరకూ బైక్ ర్యాలీ నిర్వహించారు. అటుపై ప్రశాంత నగర్ కాలనీ నుంచి సింగుపురం ప్రభుత్వ ఉన్నత పాఠశాల వరకూ మూడు కిలోమీటర్ల మేర లోకేశ్ కు మద్దతుగా పార్టీ హై కమాండ్ పిలుపు మేరకు పాదయాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.."టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి లోకేశ్ బాబు ప్రజల కోసం నిరంతరం పనిచేస్తూ వారి సమస్యలు తెలుసుకుంటున్నారని, ఎండనకా, వాననకా, చెట్టనకా, పుట్టనకా నిరంతరం ప్రజల మధ్యే ఉంటూ వారి బాగోగులు తెలుసుకుంటూ, రానున్న కాలంలో అధికారంలోకి వస్తే ప్రజా ప్రభుత్వ నిర్మాణం ఏ విధంగా చేయగలమో చెబుతూ వివరిస్తూ ముందుకు దూసుకుపోతున్నారన్నారు. ముఖ్యంగా ప్రభుత్వ వైఫల్యాలను వివరించడంలో ఆయన మరింత స్పష్టతతో వివరణాత్మక విశ్లేషణాత్మకతో ధోరణితో పనిచేయడం, సంబంధిత శ్రేణులను ఉత్సాహ పరుస్తూ పరుగులు తీయడం ఓ శుభ పరిణామమన్నారు. "ముఖ్యంగా ఈ ప్రభుత్వం ప్రజా వ్యతిరేక నిర్ణయాలు తీసుకుంటూ రైతు, మహిళ, శ్రామిక, యువజన వర్గాలను మోసం చేస్తోందని, వీటిపై యువగళంలో లోకేశ్ బాబు గొంతుక వినిపిస్తున్నారన్నారు. ఈ పాదయాత్రలో టీడీపీ శ్రేణులు పాల్గొన్నాయి.

యువగళానికి సంఘీభావ పాదయాత్ర

విశాలాంధ్ర-ఆముదాలవలస: తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధానకార్యదర్శి, మాజీ మంత్రివర్యులు నారా లోకేష్ రాష్ట్ర వ్యాప్తంగా చేపడుతున్న యువగళం పాదయాత్ర నేటితో 200 రోజుల పూర్తి చేసుకున్న సందర్భంగా ఆముదాలవలస మండల కేంద్రంలో తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులతో చేపట్టిన సంఘీభావ పాదయాత్రలో శ్రీకాకుళం పార్లమెంట్ అధ్యక్షులు కూన రవికుమార్, పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ ద్వారపూడి జగదీష్ ఆధ్వర్యంలో వెంకటేశ్వర కళ్యాణ మండపం నుంచి పట్టణ పురవీధుల్లో ర్యాలీ నిర్వహించారు. 2700 వందల కిలోమీటర్లు పాదయాత్ర పూర్తి చేసిన నారా లోకేష్ కు సంఘీభావంగా పాదయాత్ర చేపట్టారు. అలాగే 1676 గ్రామాలను, 64 సభలను, 8 రాజకీయ విశ్లేషణలను 200 రోజుల్లో 77 నియోజకవర్గాల్లో చేపట్టిన ఘనత లోకేష్కు చెందుతుందని వారన్నారు. ముందుగా "బాబు షూరిటీ భవిష్యత్ గ్యారెంటీ" పథకంపై క్షేత్రస్థాయిలో ప్రజలకు అవగాహన కల్పించాలని పిలుపునిచ్చారు. వైసిపి దురాగతాలను ప్రజల్లోకి తీసుకువెళ్లి వారి ఆశీర్వాదం పొందాలని ద్వారపూడి జగదీశ్వరరావు అన్నారు. టిడిపి జాతీయ అధ్యక్షులు చంద్రబాబు నాయుడు ప్రజల కోసం, వారి ఆర్థిక అభ్యున్నతి కోసం నిరంతరం కృషి చేస్తున్న విషయాలను గ్రామాల్లో వివరించి పార్టీ బలోపేతానికి కృషి చేయాలి అన్నారు. ఎన్నికలు ఎప్పుడు జరిగిన విజయం తెలుగుదేశం పార్టీ దేనని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పలువురు పార్టీ శ్రేణులతో పాటు వివిధ శాఖల ప్రతినిధులు సర్పంచులు ఎంపీటీసీలు తెలుగుదేశం పార్టీ అభిమానులు పాల్గొన్నారు.

కుక్కకాటు బాధితునికి బీమా సాయం

విశాలాంధ్ర-సోంపేట : మండలం మాకన్నపురం పంచాయతీ శారదాపురం గ్రామంలో ఇటీవల కుక్కకాటుకు గురై ర్యాబిస్ వ్యాధితో మరణించిన బాధిత కుటుంబానికి వైఎస్సార్ బీమా పథకం కింద అడ్వాన్స్‌గా 10వేల రూపాయల సహాయాన్ని ఎంపీపీ డాక్టర్ నిమ్మన దాసు చేతుల మీదుగా గురువారం అందజేశారు. మిగతా 90వేల రూపాయలు నామిని అకౌంట్‌లో త్వరలో జమ అవుతాయని తెలిపారు. అలాగే శారదాపురం గ్రామంలో వైసీపీ నాయకుడు బదకల శేఖర్ తండ్రి బైరాగి అకాల మరణం చెందడంతో వారి కుటుంబాన్ని ఎంపీపీ పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఈకార్యక్రమంలో పాపారావు, తులసీరావు, బుద్దాన శ్రీకృష్ణ, కోదండరావు, తదితరులు పాల్గొన్నారు.

కొత్తమ్మతల్లి ఆలయంలో భక్తులకు అన్నదానం

విశాలాంధ్ర-కోటబొమ్మాళి: స్థానిక శ్రీ కొత్తమ్మతల్లి ఆలయంలో గురువారం 500 మంది భక్తులకు అన్నప్రసాదం అందజేయటం జరిగిందని ఆలయ కార్యనిర్వాహణాధికారి వాకచర్ల రాధాక్రిష్ణ అన్నారు. గురువారం, శ్రావణమాసం, రాఖిపౌర్ణమిలు సందర్భంగా కొత్తమ్మతల్లి భక్తులకు గాజులమ్మతల్లిగా దర్శనమివ్వటంతో అమ్మవారిని దర్శించుకోవటానికి భక్తులు పోటేత్తారు. అమ్మవారికి భక్తులు సమర్పించిన 5000 గాజులతో ఆలయ పూజారి కమ్మకట్టు రాజేష్ భక్తులతో కలిసి అమ్మవారిని గాజులమ్మతల్లిగా అలంకరించారని, ఈ రోజుల్లో అమ్మవారిని దర్శించుకుంటే వారి కోరికలు నెరవేరుతాయని ఇక్కడ భక్తుల నమ్మకమని ఆలయ ఈఓ రాధాక్రిష్ణ తెలిపారు.

మండప నిర్మాణానికి భూమి పూజ

విశాలాంధ్ర-కోటబొమ్మాళి: మండలంలోగల మాసాహెబ్‌పేట పంచాయతీ కమలనాభపరం గ్రామంలో సర్పంచ్, రాష్ట్ర కళింగ కర్పోరేషన్ డైరెక్టర్ సంపతిరావు హేమసుందరరాజు గ్రామస్థులు, యువతతో కలిసి మండప నిర్మాణానికి భూమి పూజ చేశారు. గ్రామస్థులుచ ముఖ్యంగా యువత మన గ్రామంలో మండపం నిర్మించాలని పలుమార్లు తమకు విన్నవించుకోగా గ్రామం మధ్యలో ఇతరల వద్దనుంచి మండపంకు కావాల్సిన స్థలంను సేకరించి, ఈ స్థలంలో మండపం నిర్మాణానికి భూమి పూజచేయటం జరిగిందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామపెద్దలు, యువత, వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

రోడ్డు ప్రమాదంలో ముగ్గురుకు గాయాలు



విశాలాంధ్ర-కోటబొమ్మాళి : జాతీయ రహదారి నిమ్మాడ గ్రామ సమీపంలో గురువారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ముగ్గురకు గాయాలయ్యాయి. వివరాల్లోకి వెళితే నరసన్నపేట నుంచి పలాసా వెలుతున్న పలాసా డిపోకు చెందిన ఆర్టీసీ బస్సు నిమ్మాడ వద్ద టిక్కెట్లు ఎక్కించుకొని వెలుతుండగా వేగంగా వెనుక నుంచి వచ్చిన లారీ బస్సుకు బలంగా ఢీ కొనడంతో ఈ ప్రమాధం జరిగింది. ఈ ప్రమాధంలో బస్సు వెనుక సీటులో ఉన్న నరసన్నపేటకు చెందిన తంగుడు సంగీత, వజ్జ గోపాలరావు, లక్ష్మణరావులు తీవ్రంగా గాయపడ్డారు. గాయపడిన వారికి స్థానిక 108 సహాయంతో నరసన్నపేట ప్రభుత్వ అసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. ఈ మేరకు స్థానిక ఎస్ఐ షేక్ మహ్మద్ అలీ కేసు నమోదు చేసి ధర్యాప్తు చేస్తున్నామన్నారు.

గృహప్రవేశ కార్యక్రమంలో పాల్గొన్న సిరిపురం తేజశ్వరరావు

విశాలాంధ్ర-పాతపట్నం: మండల కేంద్రానికి చెందిన సిరిపురం మన్మధరావు (ఉపాధ్యాయులు), సునీత దంపతుల గృహప్రవేశంలో పాల్గొన్న పాతపట్న నియోజక వర్గ సీనియర్ నాయకులు సిరిపురం తేజేశ్వరరావు పాల్గొన్నారు. వారితో పాటు సరాలి సర్పంచ్ పడాల షణ్ముఖరావు, పైలా భాస్కరరావు మరియు తదితరులు పాల్గొన్నారు.